క్లుప్తంగా

నిరుపేద విద్యార్థికి ఎమ్మెల్సీ కవిత చేయూత



నిజామాబాద్‌నాగారం: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి పెద్దమనుసు చాటుకున్నారు. నగరానికి చెందిన సామల రితీష్‌కు అమెరికాలోని నార్త్ వెస్ట్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ సీటు లభించింది. అతడి తండ్రి అమెరికాకు తన కొడుకుని పంపించే స్తోమత లేక ఇబ్బందులపాలు అయ్యారు. ఈ విషయాన్ని రితీష్ ఎమ్మెల్సీ కవిత గారికి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ కవిత రితీష్ అమెరికా వెళ్లడానికి అవసరమయ్యే ఖర్చులను భరించారు. ఎమ్మెల్సీ కవితకు రితీష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

మైనారిటీ ఏరియాలో సౌకర్యాలు కల్పించాలి



ఖలీల్‌వాడి: నగరంలోని మైనారిటీ ఏరియాలో సౌకర్యాలు కల్పించాలని మైనార్టీ కాంగ్రెస్ నేత సయ్యద్ కై సర్ అన్నారు. అహ్మద్‌బజార్‌లో ఏర్పాటు చేసిన నాన్‌వెజ్ మార్కెట్‌ను ప్రారంభించడానికి మంత్రి రాకపోవడంతో మంగళవారం పార్టీ నేతలు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌నేతలు నరేందర్ సింగ్, ఇలియాస్‌లెమన్, తదితరులున్నారు.

జీపీ భవన స్థలాల పరిశీలన




నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ధర్మారాం తండా, రాంనగర్ గ్రామాలలో కొత్తగా నిర్మించే గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణాలకు స్థలాలను మంగళవారం రూరల్ తహసీల్దార్ అనురోధ్, ఎంపీడీవో మల్లేషలు పరిశీలించారు. సర్పంచ్ గంగారాం నాయక్, సమ్రీన్ బిలాని, ఎంపీవో మధురిమా, ఏపీవో పద్మ, ఆర్ఐ హరీష్‌రెడ్డి, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు, ప్రజలతో మంత్రి మాట్లాడాలి




ఖలీల్‌వాడి: నగర పర్యటనకు వస్తున్న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మున్సిపల్ కార్మికులు, నగర ప్రజలతో మాట్లాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. మంగళవారం కోటగల్లి శ్రామిక భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించేలా మంత్రి చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు రాజేశ్వర్, కిరణ్, లక్ష్మీకాంత్, శాంతికుమార్, గంగాధర్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని మాణిక్ భవన్ పాఠశాల 1969 –70 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 53 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటూరి దయానంద్, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ రవికిరణ్‌రావు, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు .

మధ్యంతర భృతి ప్రకటించాలి



నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. నగరంలో మంగళవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పీఆర్సీ కమిటీని నియమించి, తక్షణమే మధ్యంతర భృతిప్రకటించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రమేష్, బాలచంద్రం, మహేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో 'గృహలక్ష్మి' కౌంటర్

- అర్హులు దరఖాస్తు చేసుకోవాలి
- నగర కార్పొరేషన్ కమిషనర్ మంద మకరందు



నగర కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన గృహలక్ష్మి దరఖాస్తుల కౌంటర్

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గృహలక్ష్మికి సంబంధించి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవడానికి కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేసిన్నట్లు కమిషనర్ మంద మకరందు తెలిపారు. మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో మంగళవారం పలువురు మహిళలు దరఖాస్తులు చేయడానికి వచ్చారన్నారు. ఈనెల 10వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో సకాలంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మెప్మా ప్రాజెక్టు అధికారి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రూరల్ మండలంలో..

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలంలో అర్హతగల నిరుపేదల నుంచి గృహలక్ష్మీ దరఖాస్తులు తీసుకోవాలని రూరల్ మండలం తహసీల్దార్ అనురోధ్ తెలిపారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు ఆయన సర్క్యులర్ జారీ చేశారు. దరఖాస్తులను ఈ నెలా 10వరకు నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో అందజేయలన్నారు. దరఖాస్తుతోపాటు ఆధార్‌కార్డు జిరాక్స్, రేషన్ జిరాక్స్, కుల ధృవీకరణ పత్రం, సొంత స్థలం, సెల్ఫ్ డిక్లరేషన్ జత పరిచి ఇవ్వాలని కోరారు.

తల్లిపాలు అమృతం వంటివి



యానంపల్లి తండాలో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



మెట్టుమర్రితండాలో..

డిచ్‌పల్లి: తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని, బిడ్డ పుట్టగానే గంటలోపు ముర్రుపాలు తాగించాలని నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి సీడీపీవో స్వర్ణలత అన్నారు. మండలంలోని యానంపల్లి తండా, ధర్మారం(బి) గ్రామాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆమె పాల్గొని, మాట్లాడుతూ.. తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచులు నీల బలరాం, పత్తి మమత ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈసందర్భంగా ఐసీడీఎస్ సిబ్బంది గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయరాణి, టీచర్లు యశోద, కవిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ



అన్నారాన్‌పల్లిలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

ఇందల్వాయి: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, రూ.500లకే సిలిండర్ అందజేస్తామని రూరల్ పార్టీ ఇన్‌చార్జి భూపతి రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ పేర్కొన్నారు. మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామంలో మంగళవారం వారు పర్యటించారు. కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. జిల్లా కిసాన్ ఖేత్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, డీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నవీన్ గౌడ్, వెంకట్ రెడ్డి, ఒడ్డెరాజు, సాయిరెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

సిరికొండ: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే పేదలకు మేలు జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటపల్లి నాగేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు .యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటాం

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- జాతీయ జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు సన్మానం



బాజిరెడ్డిని సన్మానిస్తున్న దివ్యాంగులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జిల్లాలోని క్రీడాకారులకు అండగా ఉంటామని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. భారత జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా క్రీడాకారులను మంగళవారం ఆయన మండలకేంద్రంలో సన్మానించారు. జిల్లాకు చెందిన లకావత్ రాణి, అజ్మీర ఇందు, త్వరలో అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగామోహన్ తెలిపారు. ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

నిధుల ప్రొసీడింగ్ కాపీల అందజేత

డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి, ధర్పల్లి మండలం మైలారం గ్రామాల్లో మాదిగ సంఘం భవనాల నిర్మాణం కోసం ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూ.15లక్షలు నిధులు మంజూరు చేశారు. మంగళవారం రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాదిగ సంఘాల సభ్యులకు నిధుల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.

ఆర్టీసీ చైర్మన్‌ను కలిసిన ఆర్డీవో

నిజామాబాద్ ఆర్డీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాజేంద్రకుమార్ మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.



క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కమీషన్ 'డబుల్'పై డీలర్ల హర్షం

సుభాష్‌నగర్/నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలోని రేషన్‌డీలర్లకు వారికిచ్చే కమీషన్‌ను రెట్టింపు చేయడమే కాకుండా హెల్త్‌కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించడంపై రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం వారు ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేశ్ గుప్తాను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. రేషన్‌డీలర్లు, జేఏసీ నాయకులు ఉన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన దివ్యాంగులతో కలిసి సెల్ఫీ దిగారు. అంతకుముందు బాజిరెడ్డిని వారు సన్మానించారు.

ప్రజలు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సీఐ కృష్ణ

ఇందల్వాయి: మహిళల భద్రత, సామాజిక శాంతిపై ప్రజలు బాధ్యత కలిగి ఉండాలని డిచ్‌పల్లి సీఐ కృష్ణ పేర్కొన్నారు. మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ, వీడీసీ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'హ్యూమన్ ట్రాఫికింగ్, మహిళల భద్రత, టెక్నాలజీ దుర్వినియోగం' అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువతీయువకులు సెల్‌ఫోన్ మోజులో మోసగాళ్ల బారిన పడవద్దని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చదువు, కెరీర్, కుటుంబం వంటి అంశాలపై యువత శ్రద్ధ చూపాలన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు వీడీసీలు, పంచాయతీ పాలకవర్గాలు కృషి చేయాలని సూచించారు. ఎస్సై మహేష్, సర్పంచ్ తేలు విజయ, ఎంపీటీసీ అశ్విని శ్రీనివాస్, ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

ఖలీల్‌వాడి: నగరంలోని ఆక్యూపైర్ టాక్స్, రద్దు చేయబడిన సెల్ఫ్ అసెస్మెంట్ టాక్స్ బాధితుల గోస విని, వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక నగర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కమిషనర్ మకరందుకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ జీవో ప్రకారం సెల్ఫ్ అసెస్మెంట్ టాక్స్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు ఇంటి పన్ను చెల్లించి, సెల్ఫ్ అసెస్మెంట్ పొందినప్పటికీ, అధికారులు రద్దు చేశారన్నారు. ఈ వ్యవహారంలో అవినీతికి పాల్పడిన వారిని వదిలివేసి నిరుపేదలను శిక్షించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలకు న్యాయం చేయాలన్నారు. నాయకులు రాములు, సుజాత, కృష్ణ, రాజమణి, స్వరూప పాల్గొన్నారు.

సంక్షిప్తం

పేద విద్యార్థినికి ఉచిత విద్య

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పేద విద్యార్థిని అక్షయకు ఉచితంగా విద్య బోధన అందించడానికి సిరికొండలోని కిడ్స్ పార్క్ పాఠశాల యాజమాన్యం ముందుకొచ్చింది. ఈమేరకు పాఠశాలలో మంగళవారం బాలికకు అడ్మిషన్ ఇచ్చారు. సర్పంచ్ రమేష్, ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, హెడ్ మాస్టర్ ఆసిఫ్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ అభివృద్ధికి ఎంపీటీసీ గడ్డం గంగారెడ్డి రూ.25వేల విరాళాన్ని అందజేశారు. ఈమేరకు ఎస్‌ఎంసీ చైర్మన్ గడ్డం రాజారెడ్డికి చెక్కును అందజేశారు. ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్, మాజీ సర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీల అందజేత

జక్రాన్‌పల్లి: మండలంలోని చింతలూర్, కలిగోట్ గ్రామాలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఎంపీపీ కుంచాల విమల రాజు మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ పోతే రాజు, అక్బర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



ఇందల్వాయి: మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో మంగళవారం పశువైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు నివారణ టీకాలు, నట్టల మందులు వేశారు. మండల పశు వైద్యాధికారి గంగాప్రసాద్, ఎంపీపీ రమేష్ నాయక్, సర్పంచ్ లలిత దాసు పాల్గొన్నారు.

రాజేందర్‌రెడ్డికి సన్మానం

నిజామాబాద్‌నాగారం:బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈసీ మెంబర్‌గా ఎన్నికైన మంథని రాజేందర్ రెడ్డిని మంగళవారం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి గంగా మోహన్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: జిల్లాకేంద్రంలో ఈనెల 10న తపస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు పరళి కృష్ణవేణి భట్టు బద్రినాథ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో కార్యక్రమని పోస్టర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు ధర్నాకు తరలిరావాలన్నారు.

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు చేయాలి

నిజామాబాద్‌అర్బన్: బీసీ కులానికి చెందిన లబాన్ లంబాడీలను ఎస్టీ జాబితాలో కలపాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ పేర్కొనడం సరికాదని, వెంటనే ఆయన సభ్యత్వం రద్దు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నేనవాత్ జైత్రం రాథోడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో జై భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ ప్రాముఖ్యతపై మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు త్వరలో బహుమతులు ప్రదానం చేస్తామని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిరాం తెలిపారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం 34వ రోజు కొనసాగింది చేరుకుంది. సంఘం మండల అధ్యక్షుడు నవీన్, ప్రధాన కార్యదర్శి భానుచందర్, శ్రీనివాస్, కస్తూరి రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

టీచింగ్, రీడింగ్ మెటీరియల్ అందజేత

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నానాశిగల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మేధోవైకల్యం కలిగిన బాలబాలికలకు టీచింగ్ రీడింగ్ మెటీరియల్‌ను మంగళవారం డీఈవో దుర్గాప్రసాద్ అందజేశారు. విద్యావనరుల కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు, హెచ్ఎం వాసుదేవరావు, ప్రభాకర్, రీసోర్స్‌పర్సన్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



గాజుల జగదీష్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలోని గాజుల జగదీష్ (35) అదృశ్యమైనట్లు ఏఎస్ఐ దయాళ్‌సింగ్ మంగళవారం తెలిపారు. మార్చి 21న ఇంట్లో నుంచి వెళ్లిన జగదీష్ ఇప్పటికీ తిరిగి రాలేదన్నారు. జగదీష్ తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యం

వేల్పూర్: వేల్పూర్‌లోని కేసీఆర్ కాలనీకి చెందిన ఓ వివాహిత మంగళవారం అదృశ్యమైందని ఎస్సై వినయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన వివాహిత ఇప్పటికీ తిరిగి రాలేదన్నారు. ఈమేరకు వివాహిత భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగించాలి



ఖలీల్‌వాడి: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు పొడిగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో సమస్యలను వివరిస్తూ మంత్రి కేటీఆర్‌కు బహిరంగ లేఖను విడుదల చేశారు. నాయకులు ఓమయ్య, హనుమండ్లు, ఆనంద్, ఫయీముద్దీన్ పాల్గొన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తుల గడువు తేదీని నెలపాటు పొడగించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ సహాయకార్యదర్శి చంద్రపు సాయాగౌడ్, మండల కార్యదర్శి దండు గంగమల్లు డిమాండ్‌చేశారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు నారాయణ, రమేష్, డప్పు గంగారాం, సాయిబాబా, దండు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతి తీరని లోటు

సిరికొండ: ప్రజా గాయకుడు గద్దర్ మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు అని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల పార్టీ జిల్లా కమిటీ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

ఖలీల్ వాడి: గద్దర్ అజరామరుడని సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవ రావు అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో ఏర్పాటు చేసిన గద్దర్ సంతాప సమావేశంలో ఆయన మాట్లాడారు. గద్దర్ చిత్రపటానికి న్యాయవాదులు నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు ఉన్నారు.

గుడితండాలో కత్తిపోట్లు

- ఒకరికి గాయాలు

మోపాల్(నిజామాబాద్ రూరల్): మండలంలోని గుడితండా గ్రామ పరిధిలో మంగళవారం డబ్బుల విషయమై ఇద్దరు అన్నదమ్ముల మధ్య గొడవ జరిగి, కత్తిపోట్లకు దారితీసింది. ఏఎస్ఐ దయాళ్ సింగ్ తెలిపిన వివరాలు ఇలా.. గ్రామంలోని రాట్ల మహేందర్, శ్రీనివాస్ అన్నదమ్ములు. శ్రీనివాస్ భూమి మహేందర్ కొనుగోలు చేశాడు. డబ్బుల విషయమై వారి మధ్య గొడవ జరిగింది. దీంతో శ్రీనివాస్ అన్న మహేందర్‌పై కత్తితో దాడి చేశాడు. మహేందర్ వీపు, చేతిపై గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మంత్రి పర్యటనను బహిష్కరిస్తున్నాం



సుభాష్‌నగర్: బీఆర్ఎస్ ప్రభుత్వం నిజామాబాద్ నగర అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, అందుకే బుధవారం మంత్రి కేటీఆర్ పర్యటనను బీజేపీ బహిష్కరిస్తుందని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ న్యాలం రాజు పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అర్బన్ ఎమ్మెల్యే కేవలం ప్రచార ఆర్భాటానికే ప్రాధాన్యతనిస్తున్నారని, ఆరేళ్లుగా ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. డివిజన్లలో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. ఇప్పటికైనా నగరంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్పొరేటర్లు ప్రమోద్ కుమార్, సుక్క మధు, పంచరెడ్డి ప్రవళిక, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

సుభాష్‌నగర్: అర్బన్ హెల్త్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయడంతోపాటు వారి సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ డిమాండ్‌చేశారు. నగరంలోని ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న అర్బన్ హెల్త్ వర్కర్లకు ఆయన మద్దతు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారిని రెగ్యులర్ చేస్తామని హామీనిచ్చారు. అర్బన్ హెల్త్ వర్కర్లు, బీజేపీ నేతలున్నారు.

తెయూ విద్యార్థినులకు అభినందన



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థినులు వివేకవర్ధిని, అంకిత రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడంతో మంగళవారం వారిని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి అభినందించారు. అలాగే జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన నవ్య, పవిత్ర, ప్రియాంకను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. తెయూ సిబ్బంది ఘంటా చంద్రశేఖర్, నందిని, యోగా గురువు సిద్ధిరాములు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,100	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,332		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	100	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	40	60	దోసకాయ	10	20
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	80	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బ్రో (తెలుగు)- 1.40 ,4.40, 7.30, 10.30
స్క్రీన్-2	మెగ్-2(ఇంగ్లీష్)- 11.00 4.40 బేబి-2023(తెలుగు)-1.30,10.30 సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్ (తెలుగు)-7.20
స్క్రీన్-3	సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్ (తెలుగు)- 10.25,1.30,4.30,10.30 బేబి-2023(తెలుగు)- 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బ్రో(తెలుగు) -11.00, 1.55, 4.50, 7.45,10.40
స్క్రీన్-2	మెగ్-2(తెలుగు)3డీ-10.45,1.25 7.20,10.00 ఎల్.జి.ఎమ్(తెలుగు)-4.05
స్క్రీన్-3	రాఖీ ఔర్ రాణికి ప్రేమ్ కహాని(హిందీ)- 10.05,7.00,10.35 కృష్ణగాడు అంటే ఒక రేంజ్(తెలుగు)-1.40 మిస్టేక్(తెలుగు)-4.35
స్క్రీన్-4	బేబి(తెలుగు)-11.10, 6.30 ఓపెన్‌హైమర్(ఇంగ్లీష్)-2.40 ఎల్.జి.ఎమ్(తెలుగు)-10.00
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	మెగ్-2(తెలుగు) - 10.00, 2.00 సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్-6.00,9.00
లలితామహల్	ఎల్.జి.ఎమ్
విజయ్	బేబి